పింఛన్లతో పేదలకు భరోసా




ప్రతి పేదింటికి పింఛన్ల చేయూత

పేదలకు చేయూతతో సంక్షేమానికి పెద్దపీట

మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి

మంత్రి దామోదర రాజనర్సింహ

ఉమ్మడి మెదక్ అక్షిత బ్యూరో: సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అండగా నిలిచి, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. అర్హతే ప్రామాణికంగా ఎలాంటి రాజకీయ పక్షపాతం లేకుండా ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమం లో టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడు మండలాల నూతన పింఛనుదారులకు మంజూరు ..మిగతా 2లో



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

సోమవారం | 16 | నవంబర్ | 2026 | పేజీలు: 08



పర్మిషన్లు మర్మమంటి?

అనుమతుల వెనుక అసలు కథేంటి?

హెచ్ఎండీఏ సాంకేతిక అనుమతులు లేకుండానే పర్మిషన్లు ఇచ్చారా?

తప్పిదం ఎవరిది? బాధ్యత ఎవరు వహించారు?

పాత రికార్డులు తెరిస్తే మరిన్ని ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం!

పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి: భవన నిర్మాణ అనుమతుల మంజూరులో నిబంధనలు పాటించారా? లేక నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు జారీ అయ్యాయా? ఒకే సంస్థకు ఒకే సర్వే నంబర్ల పరిధిలో అనుమతులు మంజూరు చేయాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ఈ వ్యవహారంలో అసలు బాధ్యత ఎవరిది? ఇప్పుడు ఇవే ప్రశ్నలు పటాన్‌చెరు ప్రాంతంలో చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఘన్‌పూర్ పరిధిలో గతంలో చోటుచేసుకున్న భవన నిర్మాణ అనుమతుల వ్యవహారంపై పలు ..మిగతా 2లో

బడి..గుడి.. సమాజానికి రెండు కళ్లు

మంచి సమాజానికి విలువలే పునాది

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : ఉత్తమమైన వ్యక్తిత్వంతో కూడిన పౌరులను సమాజానికి అందించాలంటే బడి, గుడి రెండు కళ్లలాంటివేనని, బడిలో నేర్చుకున్న విలువలు గుడిలోనూ, గుడిలో నేర్చుకున్న ఆధ్యాత్మికత బడిలోనూ ఉపయోగపడతాయని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ..మిగతా 2లో

రెడ్ క్రాస్ సేవలకు కొత్త ఊపు

రెడ్‌క్రాస్ సేవల విస్తరణకు నిర్మల్ ప్రతినిధుల కృషి

గవర్నర్ సమక్షంలో నూతన ప్రతినిధుల ప్రమాణ స్వీకారం

రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా సామనపల్లి రాఘవులు ఎన్నిక

నిర్మల్‌లో సేవల విస్తరణకు మౌలిక వసతులు కల్పించాలని గవర్నర్‌కు వినతి



నిర్మల్, అక్షిత ప్రతినిధి : తెలంగాణ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేసే దిశగా నూతన ప్రతినిధుల ప్రమాణ స్వీకార కార్యక్రమం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లా నుంచి రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడు సామనపల్లి రాఘవులు, జిల్లా చైర్మన్ గొజ్జా జనార్దన్ ..మిగతా 2లో

రెడ్ క్రాస్ సేవలకు కొత్త ఊపు



మొదటి పేజీ తరువాయి...

హాజరయ్యారు.

రాష్ట్ర మేనేజింగ్ కమిటీలో నిర్మల్‌కు ప్రాతినిధ్యం

ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో సామనపల్లి రాఘవులు 'నశా ముక్త్ భారత్ అభియాన్' విభాగం నుంచి రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో గవర్నర్ సమక్షంలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రస్థాయి కమిటీలో నిర్మల్ జిల్లాకు ప్రాతినిధ్యం లభించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

జిల్లాలో సేవల విస్తరణకు ప్రత్యేక విజ్ఞప్తి

ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను నిర్మల్ జిల్లా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా సత్కరించారు. జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలను మరింత విస్తరించేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మరింత చేరువగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

అలాగే నిర్మల్ జిల్లాలో భవిష్యత్తులో నిర్వహించనున్న వివిధ సేవా కార్యక్రమాలకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో పాటు తెలంగాణ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ దాన కిశోర్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. రెడ్‌క్రాస్ సేవలను జిల్లాలో మరింత విస్తృతం చేసి, ప్రజారోగ్యం, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలిచేందుకు కృషి చేయనున్నట్లు జిల్లా ప్రతినిధులు తెలిపారు.

బడి..గుడి.. సమాజానికి రెండు కళ్లు



మొదటి పేజీ తరువాయి...

7వ డివిజన్ పరిధిలో శ్రీ చంద్ర కాలనీలో నిర్వహించినశ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొని అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఆలయ నిర్మాణం ద్వారా కాలనీ వాసులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరూ ఏకతాటిపైకి రావడం అభినందనీయమన్నారు. "బడి దగ్గర, గుడి దగ్గర, డాక్టర్ దగ్గర, న్యాయవాది దగ్గర కులం ప్రస్తావన ఉండదన్నారు. అలాంటిది కులాన్ని తీసుకొచ్చి అన్నింటికీ ఆపాదిస్తే మనం చాలా చిన్న మనుషులుగా ఆలోచిస్తున్నట్లే లెక్క" అని ఆయన హితవు పలికారు. మనుషులంతా ఆ పరమాత్ముని దీవెనతో భూమిపైకి వచ్చారని, అందరూ ఈ భూతల్లి బిడ్డలేనని గ్రహించి అందరూ కలిసి మెలిసి జీవించాలని సూచించారు. మనలో మనం గీతలు గీసుకోవాల్సిన అవసరం లేనేలేదని, అన్ని ధార్మిక శాస్త్రాలు, గ్రంథాలు బోధిస్తున్నాయని గుర్తుచేశారు.

మనుషులంతా ఒక్కటేనని మనస్ఫూర్తిగా నమ్మేవారికే భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆయన అన్నారు. ఈ మహత్తర కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తయి, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం మరింత వైభవంగా జరగాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి తాను అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ నిర్వాహకులు అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, మైత్రి యాదయ్య, కార్పొరేటర్లు కుర్వ మంజుల శ్రీశైలం, రామస్వామి, ఆలయ కమిటీ చైర్మన్, కార్యకర్తలు, కాలనీ పెద్దలు, స్థానిక నాయకులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'పర్మిషన్ల మర్మమేంటి?'

మొదటి పేజీ తరువాయి...

సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నంది ఇన్‌ఫ్రా టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ స్థలాలకు సంబంధించి భవన నిర్మాణ అనుమతులు మంజూరైనట్లు సమాచారం. అయితే సంబంధిత హెచ్‌ఎండీఏ సాంకేతిక లేఅవుట్ అనుమతుల అంశంపై అప్పట్లోనే ప్రశ్నలు తలెత్తినట్లు తెలుస్తోంది. ఫిర్యాదుల అనంతరం సంబంధిత రికార్డుల ద్వారా ఈ వ్యవహారంపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఒకే సంస్థకు సంబంధించి తొలుత 300 చదరపు గజాలకు పైగా ఉన్న స్థలానికి అనుమతులు మంజూరైనట్లు, అనంతరం మరోసారి 252.35 చదరపు గజాల స్థలానికి కూడా భవన నిర్మాణ అనుమతులు జారీ అయినట్లు సమాచారం. అయితే ఈ రెండు సందర్భాల్లోనూ అనుమతులు రద్దు కావడం సాధారణ పరిపాలనా వ్యవహారంగా కొట్టిపారేయలేని అంశం.

మొదటిసారి అనుమతుల విషయంలో తలెత్తిన అభ్యంతరాలు రెండోసారి అనుమతులు ఇచ్చే ముందు అధికారుల దృష్టికి రాలేదా? ఒకసారి రద్దు చేసిన అంశంపై మళ్లీ అనుమతులు ఎలా మంజూరయ్యాయి? సంబంధిత సాంకేతిక పత్రాలను పరిశీలించిన తర్వాతే అనుమతులు ఇచ్చారా? లేక కార్యాలయ రికార్డుల్లోనే సమాధానం దాగి ఉందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

హెచ్‌ఎండీఏ అనుమతులు ఎక్కడ?

భవన నిర్మాణ అనుమతుల మంజూరులో లేఅవుట్ ఆమోదం, భూమి వినియోగం, సంబంధిత సాంకేతిక అనుమతులు కీలకమైనవి. అలాంటప్పుడు హెచ్‌ఎండీఏ సాంకేతిక అనుమతుల అంశాన్ని పక్కనపెట్టి



భవన నిర్మాణ పర్మిషన్లు మంజూరు చేశారా? సంబంధిత అధికారుల పరిశీలన ఏ స్థాయిలో జరిగింది? అనుమతుల రద్దుకు దారితీసిన కారణాలేమిటి? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఆ అనుమతులు నిబంధనలకు విరుద్ధంగా మంజూరయ్యాయని తేలితే, అందుకు బాధ్యులైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అప్పట్లో అనుమతులు మంజూరు చేసిన అధికారులు, సిబ్బంది నుంచి వివరణ కోరారా? అంతర్గత విచారణ జరిగిందా? జరిగినట్లయితే దాని ఫలితం ఏమిటి? అన్న విషయాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది.

పాత రికార్డులు బయటపెడితే మరిన్ని ప్రశ్నలు?

నాడు గ్రామపంచాయతీ, మధ్యంతరం మున్సిపల్, నేడు ఉన్న జిహెచ్‌ఎంసి ఈ వ్యవహారానికి సంబంధించిన పాత ఫైళ్లు, అనుమతి పత్రాలు, ఉత్తర్వులు, సాంకేతిక అనుమతుల వివరాలు ప్రస్తుతం ఏ కార్యాలయంలో ఉన్నాయి? పరిపాలనా మార్పుల అనంతరం వాటి బాధ్యతలు ఎవరి పరిధిలోకి వెళ్లాయి? మున్సిపల్, జీహెచ్‌ఎంసీ అధికారుల వద్ద ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి సమాచారం ఉందా? ఈ అంశంలో పరిశీలించాల్సిన రికార్డులు, అధికారిక పత్రాలు, పరస్పర విరుద్ధంగా కనిపిస్తున్న పరిణామాలు అనేక సందేహాలకు వ్యక్తమవుతున్నాయి. అవసరమైన అన్ని వివరాలు ఒకేసారి బయటపెట్టకపోయినా, సంబంధిత రికార్డుల సమగ్ర పరిశీలన జరిగితే మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు.

అధికారుల మౌనం.. సమాధానం చెప్పాల్సిన సమయం!

భవన నిర్మాణ అనుమతుల పరిశీలనలో వ్యవస్థాగత లోపాలకు అద్దం పడుతోందా? అన్నది తేలాల్సి ఉంది. జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, సంబంధిత మున్సిపల్, జీహెచ్‌ఎంసీ అధికారులు ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలి. అనుమతుల మంజూరు జరిగిన ప్రతి పరిణామాన్ని ప్రజలకు వివరించాలి. బాధ్యత ఎవరిదైనా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. రికార్డులు మాట్లాడితే వాస్తవాలు బయటపడతాయి.. ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత మాత్రం అధికారులదే..

ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన ఈ వ్యవహారంలో సంబంధిత శాఖల నుంచి వచ్చే అధికారిక వివరణ కోసం ఎదురుచూడాల్సి ఉంది.

పింఛన్లతో పేదలకు భరోసా

మొదటి పేజీ తరువాయి...

పత్రాలను మంత్రి అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేయగా, మెదక్ జిల్లాలో 11 వేల మందికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. మూడు మండలాల పరిధిలో మొత్తం 1,400 పింఛన్లు మంజూరైనట్లు వివరించారు. వీటిలో 965 మంది వితంతువులు, 166 మంది ఒంటరి మహిళలు, 195 మంది దివ్యాంగులు, 60 మంది గీత కార్మికులు ఉన్నారని చెప్పారు. కుటుంబ ఆసరాను కోల్పోయిన మహిళలకు ప్రభుత్వం అందించే పింఛన్ ఆర్థికంగా తోడ్పడటమే కాకుండా గౌరవప్రదమైన జీవనానికి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక పురోగతికి మహిళా సంఘాలను ప్రోత్సహిస్తూ రుణ సదుపాయాలు కల్పిస్తున్నామని, ఇందిరమ్మ క్యాంటీన్లు, పెట్రోలు బంకులు, డ్రోన్ల నిర్వహణ వంటి రంగాల్లోనూ ఉపాధి అవకాశాలు అందిస్తున్నామని తెలిపారు. నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి ఏటా 3,800 ఇళ్లు కేటాయిస్తుండగా, టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడు మండలాలకు 1,400 ఇళ్లు మంజూరు చేశామని, ఇప్పటికే 400 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని వెల్లడించారు. మిగిలిన అర్హులకు కూడా విడతలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్తు, వడ్డీలేని రుణాలు, గృహ నిర్మాణం వంటి



పథకాలతో ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వెనుకబడిన టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడు, అందోల్ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యం కల్పిస్తే స్థానిక యువతకు విస్తృతంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎల్లయ్య, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు, మెదక్ ఇన్‌చార్జి ఆర్డీవో రామకృష్ణ, టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, వివిధ మండలాల అభివృద్ధి అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా
జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రదానం
డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



మహబూబ్ నగర్,అక్షిత న్యూస్: మహబూబ్‌నగర్ పట్టణంలోని క్రౌన్ గార్డెన్‌లో టి ఆల్ ఎంఈడబ్ల్యూఏ జిల్లా మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో భారతరత్న, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి మరియు జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏ. సంజీవ్ ముదిరాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగుల అవార్డులను అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, ముఖ్యంగా విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని అన్నారు. విద్య అనేది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపే శక్తి అని, సమాజ అభివృద్ధికి విద్యే పునాది అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను గుర్తించి అవార్డులతో సత్కరించడం అభినందనీయమని, ఈ అవార్డులు మరింత బాధ్యతతో పనిచేయడానికి ప్రోత్సాహాన్ని ఇస్తాయని అన్నారు.



టి ఆల్ ఎంఈడబ్ల్యూఏ ఆధ్వర్యంలో ఉద్యోగుల సంక్షేమం, ఐక్యత, హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.పీ. మిథున్ రెడ్డి , జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫయాజ్ టి ఆల్ ఎంఈడబ్ల్యూఏ నాయకులు ఎం.డి. అయూబ్, మంజూర్ అలీ, ఎం.డి. సిరాజ్ ఖాన్, ఎం.డి. ముక్తార్, ఖాజా మొయినుద్దీన్, హస్నొద్దీన్, ఎం.డి. ఖాదర్, కాంగ్రెస్ నాయకులు ఎం.ఏ. కలీమ్, బురెమోని చందు యాదవ్, అబ్రార్ హుస్సేన్, మజర్ ఖాన్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

సైలెంట్ కిల్లర్‌గా మారుతున్న మధుమేహం

మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్ అక్షిత బ్యూరో: ప్రపంచ మానవాళికి, ముఖ్యంగా భారతీయులకు మధుమేహ రుగ్మత నిశ్శబ్ద హంతకిగా మారుతున్న వేళ ప్రజలు దీని పట్ల అప్రమత్తంగా ఉంటూ జీవనశైలి మార్పులను చేసుకోవాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. దేశంలో దాదాపు 100 మిలియన్ల మధుమేహ ప్రజలు ఉండడం ఒక హెచ్చరికగా తీసుకోవాలన్నారు. ఆదివార కరీంనగర్ పట్టణంలో లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి నిర్వహించిన డయాలబెటిస్ ర్యాలీ ప్రారంభంలో మేయర్ మాట్లాడుతూ ప్రజలు శారీరక వ్యాయామంతో పాటు ఆహార నియమాలను పాటించాలని కోరారు. జిల్లా గవర్నర్ మోరె భద్రేశం మాట్లాడుతూ జిల్లా 320జి పరిధిలోని వందకు పైగా లయన్స్ క్లబ్బులు నవంబరు మాసంలో మధుమేహ పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్త లయన్ గుండోజు లక్ష్మయ్య నాయకత్వంలో తెలంగాణ కూడలిలో మేయర్ శ్రీనివాస్, లయన్ మోరె భద్రేశం జెండా ఊపి ప్రారంభించిన డయాబెటిస్ ర్యాలీలో పాల్గొన్న లయన్ సభ్యులు నినాదాలు చేస్తూ, ప్లెకార్డులను ధరించి నగర పౌరుల దృష్టిని ఆకర్షిస్తూ బస్ స్టాండ్ మీదుగా టవర్ సర్కిల్ వరకు చేరుకున్నారు. ఈ డయాబెటిస్ అవేర్నెస్ ర్యాలీలో పిడిజీ హెచ్ రాజిరెడ్డి, సీనియర్ లయన్స్ కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, కరీంనగర్ లోని పరిసర ప్రాంతాలలో ఉన్న అన్ని లయన్స్ క్లబ్ ల సభ్యులు పి.ఎస్.టి లు, జడ్సీలు, ఆర్సిలు, పి.ఆర్.సి లు పి..జెడ్.సీలు పాల్గొని టవర్ సర్కిల్ ప్రాంతంలో ప్రజలకు మధుమేహం పట్ల అవగాహన కల్పించారు.

పిల్లుట్ల గ్రామంలో ఘనంగా బాల గ్రామసభ

బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం, గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యంపై చర్చ



నర్సాపూర్,అక్షిత న్యూస్: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పిల్లుట్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బాల గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన బాల గ్రామసభలో పిల్లల హక్కులు, నాణ్యమైన విద్య, ఆరోగ్య పరిరక్షణ, బాలల సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. అలాగే గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో బాలల భాగస్వామ్యం, వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.బాలల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే బాల గ్రామసభ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణతో పాటు వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
సోషల్ మీడియా యాప్‌లను గుడ్డిగా నమ్మవద్దు షి టీమ్ ఎస్సై రావెళ్ల రామారావు



వరంగల్, అక్షిత బ్యూరో: దేశాయిపేట నండూరి ప్రసాద్ రావు నగర్, లో షీ టీం ఆధ్వర్యం లో అవగాహన కలిగించిన షీ టీమ్ ఎస్ఐ రావెళ్ల రామారావు ప్రతిరోజు కూలి పనులు చేసుకోవడానికి పొద్దున పోయి సాయంత్రం వస్తారని అటువంటి క్రమంలో పిల్లలతో గడపటానికి సమయం ఉండని కారణంగా ఆ తల్లిదండ్రుల ప్రేమ దక్కని వారు ఆకర్షణకు లోనై తప్పటడుగులు వేసి ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ స్నాప్ చాట్ రకరకాల సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయం లేని వ్యక్తులకు ఫ్రెండ్ రిక్వెస్టు ఆమోదించి వారి ప్రలోభాలకు లోనై మోసపోతున్నారని పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు ఎవరితో స్నేహం చేస్తున్నారనీ కాలేజీలకు స్కూళ్లకు వెళ్తున్నారా లేదా అనేది ప్రతి తల్లిదండ్రి ఆరాధిసి శ్రద్ధ తీసుకోవాలని పిల్లలతో సమయం కేటాయించాలని ఆకతాయిల వల్ల గాని లైంగిక వేధింపులకు గురి చేసే వారి వల్ల గాని ఎవరికైనా ఎలాంటి ఇబ్బంది జరిగిన షీ టీమ్ ని ఆశ్రయించాలని వెంటనే పరిష్కారం లభిస్తుందని సైబర్ నేరాలు పట్ల ప్రజలు ఇప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండాలసలన్నారు. లోన్ యాప్ల గిఫ్ట్ కూపన్స్ ఇచ్చే యాప్ల గొలుసుకట్టు నేరాలు జరిగే వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే డయల్ 112 కు కాల్ చేయాలని 8712685142 షీ టీం నెంబర్ కు కాల్ చేయాలని టి సేఫ్ యాప్ ప్రతి మహిళ ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎన్,పి,ఆర్ నగర్ ప్రెసిడెంట్ దేవేందర్ ,భాష మహిళలు ధనలక్ష్మి విజయ రాధ,స్థానికులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ రూరల్,నవంబర్ 15 (అక్షిత న్యూస్): కోదాడ మండలం రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన అన్నెం శ్రీనివాసరెడ్డి -- రజనీ దంపతుల కుమారుడు గణేష్ రెడ్డి వివాహ వేడుక హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

ఎన్టీఆర్ నగర్, తాజ్ నగర్‌లో తాగునీటి సమస్యకు పరిష్కారం..
మాజీ కార్పొరేటర్ సాయిబాబా..



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి: నల్లగండ్ల డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, తాజ్ నగర్ కాలనీలలో నెలకొన్న తాగునీటి సమస్యకు బోరు ఏర్పాటు ద్వారా పరిష్కారం లభించిందనీ శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన బోరు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బోరును ప్రారంభించి నీటిని విడుదల చేశారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజ్ నాయక్, మోహన్ నాయక్, ఎం. శంకర్, ఎం. హిరియా, ఎం. రాజు, ఎం.రవి, ఎం. జంపా, లోకేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాధించే వరకు పోరు

రాజకీయ ఒత్తిడితోనే మిర్యాలగూడ జిల్లా



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు విషయంపై అన్ని రాజకీయ పార్టీలపై ఒత్తిడి తెచ్చి జిల్లా ఏర్పాటు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా సాధన సమితి నాయకులు టి.అర్జున్, తెలంగాణ గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవినాయక్, బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ దినేష్, బిజెపి పట్టణ నాయకులు చిలుకూరి శ్యామ్, ఎంసిపిఐ నాయకులు పోతుగంటి కాశీలు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు అతిథి గృహంలో జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సాధన అఖిలపక్ష, ప్రజా సంఘాల సమావేశంలో బాధ్యులు మాట్లాడుతూ మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు మిర్యాలగూడ ప్రజలందరి ఆకాంక్ష అన్నారు. నూతన జిల్లాల ఏర్పాటు సమయంలోనే మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు విషయంలో వివక్ష చూపారని ఇప్పటికైనా నూతన జిల్లాల ఏర్పాటు కోసం జరుగుతున్న ప్రయత్నాల్లో మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు చేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా ఏర్పాటు ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన, సంఘాలతో కమిటీ ఏర్పాటు చేసుకొని ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన అవసరముందన్నారు. అన్నీ రాజకీయ పార్టీల నాయకులకు వినతి పత్రాల సమర్పణ, జిల్లా ఏర్పాటు కమిటీ ఏర్పాటు, ప్రజలను చైతన్య పరచడం, విద్యార్థి యువజన అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయడం ప్రధానమని అన్నారు. జిల్లా ఏర్పాటు ఉద్యమంలో మిర్యాలగూడతో పాటు నాగార్జునసాగర్, హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలను కలిపి ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాల కోసం జిల్లా ఏర్పాటు ఆవశ్యకమని ప్రజల వ్యయప్రయాసాలు, సమస్యల పరిష్కారానికి, ఉపాధి అవకాశాలకు జిల్లా ఏర్పాటు ఏకైక మార్గమని సూచించారు. జిల్లా ఏర్పాటు ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు పలకాలని ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. సమావేశంలో వివిధ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు ధనుంజయ నాయుడు, గుండబోయిన నాగేశ్వరరావు, నాగరాజు, మాలోతు దశరథ నాయక్, దాసరాజు జయరాజు, కృష్ణకాంత్ నాయక్, ఎండి.షోయబ్, రవికుమార్, కాశీ యాదవ్, పరమేష్, పున్న రాములు, నాయని భాస్కర్, తిరుమలగిరి అశోక్, తిరుమలగిరి అంజి, ఉపేందర్, శ్రీనివాస్, మక్లానాయక్, చిలక శ్రీనివాస్, అజయ్ కుమార్, బచ్చలకూరి శ్రీనివాస్, కృష్ణ, ఈశ్వరచారి, మహేష్ గౌడ్, జోసెఫ్, మంద శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

బుజరంపేటలో వీఓ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

కుకట్లపల్లి--బుజరంపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నర్సాపూర్,అక్షిత న్యూస్: మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బుజరంపేట గ్రామంలో గ్రామీణ మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత సౌకర్యం కల్పించే దిశగా నిర్మించనున్న వీఓ (విలేజ్ ఆర్గనైజేషన్) భవన నిర్మాణానికి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి శనివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, నిర్మాణ పనులను ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు చేపడుతున్న కార్యక్రమాలకు శాశ్వత భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, మహిళా సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవడానికి, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించుకోవడానికి ఈ భవనం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.అనంతరం కుకట్లపల్లి--బుజరంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ కొనుగోలు సదుపాయాన్ని వినియోగించు కోవాలని సూచించారు. రైతులకు ధాన్యం విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రైతులకు మద్దతు ధర అందించడంతో పాటు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులో సేవలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఏపియం సంగీత, సీసీ రజిత,వివో ఏ సామెల్, లలిత మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: ఆమనగల్ మార్కెట్ యార్డ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వీఎస్ బార్బర్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ సంఘ సేవకులు,ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు రామన్న ముఖ్య అతిథిగా పాల్గొని షాపును ప్రారంభించారు..అనంతరం షాప్ ప్రొప్రైటర్ నవీన్ కి శుభాకాంక్షలు తెలియజేసి,నూతన వ్యాపారంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ ఆర్థికంగా ఎదగాలి.కష్టపడి పనిచేసే ప్రతి వ్యాపారికి సమాజం అండగా నిలవాలి.యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా తమకు నచ్చిన రంగంలో వ్యాపారాలు ప్రారంభించి మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి అని అన్నారు.నూతనంగా వ్యాపారం ప్రారంభించిన నవీన్ కి స్థానికులు,స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న.రామన్న మిత్రమండలి సభ్యులు రత్నగంటి భాస్కర్ శ్రీను నాయక్ నవీన్ చిన్ను తదితరులు పాల్గొన్నారు.

మహమ్మద్ సల్మాన్‌కు కుటుంబ సభ్యుల ఆత్మీయ పుట్టినరోజు శుభాకాంక్షలు



నర్సాపూర్,అక్షిత న్యూస్: మహమ్మద్ సల్మాన్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నవంబర్ 14, 2026న జన్మదిన వేడుకను పురస్కరించుకొని సల్మాన్ జీవితంలో మరెన్నో పుట్టినరోజులను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సల్మాన్ జీవితంలో ఎల్లప్పుడూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని, తాను చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని కోరుకున్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొంటూ, ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని తెలిపారు.

సల్మాన్ చిరునవ్వులు ఎప్పుడూ ఇలాగే కొనసాగాలని, కుటుంబ సభ్యుల ప్రేమానురాగాల మధ్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని మనస్ఫూర్తిగా దీవించారు.

ఈ పుట్టినరోజు సందర్భంగా మహమ్మద్ సైఫోద్దీన్, షాహిన్ బేగం, యాస్మిన్ బేగం, నవాజ్ తదితర కుటుంబ సభ్యుల తరఫున మహమ్మద్ సల్మాన్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

బిజెపి ఎస్టి మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు



కరీంనగర్ అక్షిత బ్యూరో: భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు రమావత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో భగవాన్ బిర్సా ముండా జయంతి, జాతీయ గౌరవ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, ఎస్టి మోర్చా నాయకులతో కలిసి బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా గిరిజనులను ఏకం చేసి, అటవీ హక్కులు, ఆదివాసీల ఆత్మగౌరవం కోసం భగవాన్ బిర్సా ముండా చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. గిరిజన సమాజం పట్ల ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బిర్సా ముండా జయంతిని 'జనజాతీయ గౌరవ దివస్'గా ప్రకటించడం గిరిజనులకు దక్కిన గౌరవమని తెలిపారు.గిరిజనుల సంక్షేమం, విద్య, ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేలా ఎస్టీ మోర్చా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొట్టే మురళీకృష్ణ, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు గాజుల స్వప్న,కార్పొరేటర్లు బండ రమణ, వెస్ట్ జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లావుడియా తిరుపతి నాయక్ కార్యదర్శి బానోత్ శివ నాయక్ సోషల్ మీడియా కోకన్వీనర్ మా లోతు దీక్షిత్ నాయక్ బిజెపి నాయకులు కార్యకర్తలతో పాటు జిల్లా ఎస్టీ మోర్చా పదాధికారులు, బిజెపి జిల్లా నాయకులు, కార్యకర్తలు గిరిజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆరు దశాబ్దాల తర్వాత కొండగట్టు అంజన్న

నిజరూప దర్శనం...!

నవంబర్ 21 నుంచి 40 రోజుల పాటు భక్తులకు అరుదైన ఆధ్యాత్మిక అవకాశం..

చందనోత్సవాలకు శ్రీకారం.. స్వామివారి మూలవిరాట్ దర్శనానికి భారీ ఏర్పాట్లు..





కరీంనగర్ అక్షిత బ్యూరో: తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో అరుదైన ఆధ్యాత్మిక ఘట్టానికి వేళైంది. దాదాపు ఆరు దశాబ్దాల అనంతరం స్వామివారి మూలవిరాట్‌పై పేరుకుపోయిన చందనాన్ని శాస్త్రోక్తంగా తొలగించి, భక్తులకు స్వామివారి నిజరూప దర్శన భాగ్యాన్ని కల్పించేందుకు ఆలయ అధికారులు, అర్చకులు సమాయత్తమవుతున్నారు. నవంబర్ 21 నుంచి సుమారు 40 రోజుల పాటు స్వామివారి అసలు రూపాన్ని ప్రత్యక్షంగా దర్శించుకునే అవకాశం భక్తులకు లభించనుండటంతో ఈ మహోత్సవం పట్ల భక్తుల్లో అపారమైన ఆసక్తి నెలకొంది.

"ఆరు దశాబ్దాల నిరీక్షణకు తెర"

కొండగట్టు అంజన్న మూలవిరాట్‌కు గతంలో ప్రతి శనివారం చందనం పూసి అలంకరించే సంప్రదాయం ఉండేది. కాలక్రమంలో చందనం పొర మందంగా పేరుకుపోవడంతో స్వామివారి అసలు రూపం భక్తులకు కనిపించకుండా పోయింది. 1965లో చివరిసారిగా శాస్త్రోక్తంగా చందనం తొలగించినట్లు ఆలయ చరిత్ర చెబుతోంది. అప్పట్లో స్వామివారి నిజరూపాన్ని దర్శించిన అర్చకులు ఆ రూపాన్ని చిత్రంగా గీయించగా, నేటికీ అదే స్వామివారి అసలు రూపానికి ప్రధాన ఆధారంగా నిలుస్తోంది. ప్రస్తుత తరానికి చెందిన భక్తులు, అర్చకుల్లో చాలామందికి స్వామివారి నిజరూప దర్శనం ప్రత్యక్షంగా లభించకపోవడం ఈ ఉత్సవాల ప్రత్యేకతను మరింత పెంచుతోంది.

"ఐదు రోజుల పాటు చందనం తొలగింపు" క్రతువు

ఈ నెల 15 నుంచి చందనోత్సవ కార్యక్రమాలు ప్రారంభం కానుండగా, 16 నుంచి 20వ తేదీ వరకు ఐదు రోజుల పాటు మూలవిరాట్‌పై పేరుకుపోయిన చందనాన్ని తొలగించే పవిత్ర క్రతువును నిర్వహించనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా పంచలోహాలతో రూపొందించిన సరాతాలను సిద్ధం చేశారు. మామిడి, జువ్వి, మర్రి, రావి, మేడి వంటి పవిత్ర వృక్షాల కలపతో తయారు చేసిన పనిముట్లను కూడా ఈ కార్యక్రమంలో వినియోగించనున్నారు.

చందనం తొలగింపు అనంతరం కృష్ణా, గంగ, తుంగభద్ర, కావేరి, గోదావరి నదులతో పాటు సముద్ర జలాలతో స్వామివారికి పవిత్ర అభిషేకం నిర్వహిస్తారు. తదుపరి ఆలయ సంప్రోక్షణ, యాగాలు, ఇతర శాస్త్రోక్త కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ మహాక్రతువులో జియ్యంగార్లు, రుత్విక్కులు, అర్చకులు, వేదపండితులు పాల్గొననున్నారు.

"స్వామివారి ప్రత్యేక రూపం.. భక్తులకు అరుదైన అవకాశం"

కొండగట్టు అంజన్న మూలవిరాట్ రూపం అత్యంత విశిష్టమైనదని అర్చకులు పేర్కొంటున్నారు. స్వామివారి తల భాగంలో నరసింహస్వామి శిరస్సు ఉండటంతో పాటు, ముకుళిత హస్తాలతో ఉత్తర దిశగా వెళ్తున్నట్లుగా మూలవిరాట్ రూపం ఉంటుందని వివరిస్తున్నారు. చందనం తొలగించిన అనంతరం ఈ విశిష్ట రూపాన్ని భక్తులు ప్రత్యక్షంగా దర్శించుకోనున్నారు.

నవంబర్ 16 నుంచి 20 వరకు చందనం తొలగింపు ప్రక్రియ కారణంగా గర్భగుడి తలుపులు మూసివేయనున్నారు. ఈ సమయంలో భక్తులకు దర్శనం కల్పించేందుకు నాలుగు అడుగుల ఎత్తున్న కలప విగ్రహాన్ని బాలాలయంలో ప్రతిష్ఠించనున్నారు.

"ఆలయ పునఃప్రతిష్ఠలకు ఏర్పాట్లు"

చందనోత్సవాల సందర్భంగా ఆలయంలో దెబ్బతిన్న సుదర్శన చక్రాలు, కలశాల పునఃప్రతిష్ఠకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. రాజగోపురంపై ఐదు, ఉత్తర ద్వార గోపురంపై మూడు, అమ్మవారి గర్భగుడిపై ఒక కలశాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ప్రత్యేక నిర్మాణ ఏర్పాట్లు, యాగశాల పనులు చేపడుతున్నారు.

"40 రోజుల పాటు నిజరూప దర్శనం"

నవంబర్ 21 నుంచి డిసెంబర్ 29 వరకు సుమారు 40 రోజుల పాటు స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు అందుబాటులో ఉండనుంది. ఈ సమయంలో స్వామివారి పాదాలకు మాత్రమే చందనం పూస్తారు. డిసెంబర్ 29న స్వామివారికి పూర్తిస్థాయి చందన అలంకరణ నిర్వహించనున్నారు.

"భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు"

ఆరు దశాబ్దాల తర్వాత లభిస్తున్న ఈ అరుదైన దర్శన భాగ్యాన్ని సద్వినియోగం చేసుకునేందుకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు కొండగట్టుకు తరలివచ్చే అవకాశం ఉంది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు, భద్రత, క్యూలైన్లు, తాగునీరు, ఇతర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచే కొండగట్టు అంజన్న నిజరూప దర్శనం భక్తులకు అపూర్వమైన అనుభూతిని అందించనుంది. ఆరు దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ జరగనున్న ఈ చందనోత్సవాలు కొండగట్టు చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలవనున్నాయి.

భగవాన్ బిర్సా ముండా ఆశయాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

పర్వతగిరి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో జయంతి వేడుకలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించిన జిల్లా కలెక్టర్



వరంగల్, అక్షిత బ్యూరో: భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను ఆదివారం వరంగల్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరిలోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ (వీసీ) కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రధానమంత్రి సందేశాన్ని వీక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుమ,డిటిడివో నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రఘుపతి పేట లో 48 మందికి చేయూత పెన్షన్లు మంజూరు

లబ్ధిదారులకు మంజూరైన ప్రొసీడింగ్స్

అందజేసిన పిఎసిఎస్ చైర్మన్ పురన్ హరీష్ రెడ్డి సర్పంచ్ గణేష్



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: కల్వకుర్తి మండలం రఘుపతి పేట గ్రామ పంచాయతీ లో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో పిఎసిఎస్ చైర్మన్ పురన్ హరీష్ రెడ్డి సర్పంచ్ గణేష్ అధ్వర్యంలో నూతనంగా 48 మందికి చేయూత పెన్షన్లు మంజూరయ్యాయి. వీరిలో 36 మంది వితంతువులు,నలుగురు దివ్యాంగులు, ఆరు మంది ,ఒంటరి మహిళలు,ఇద్దరు గీత కార్మికులకు ప్రొసీడింగ్స్ అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా పురన్ హరీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలైతున్నావ ని రఘుపతి పేట గ్రామపంచాయతీకి 48 పెన్షన్లు రావడం అర్హులైన నిరుపేదలు,వితంతువులు, దివ్యాంగులు,ఒంటరి మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.చేయూత పెన్షన్లు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా జి.జగన్

ప్రధాన కార్యదర్శిగా ఎస్ పరమేశం

టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య



చౌటుప్పల్ /అక్షిత న్యూస్: టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభలు ఆదివారం చౌటుప్పల్ లో మాజీ మండల కమిటీ అధ్యక్షులు కె. శ్రీను అధ్యక్షతన నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల మహాసభలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రాథమిక విద్యకు మరణ శాసనంగా మారిన జీవో నెంబర్ 25న సవరించి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, తరగతి గది ఉండేలా చూడాలన్నారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో పాఠశాలల విలీన ఆలోచనలు విరమించుకోవాలని , పిఆర్సి రిపోర్టును తెప్పించుకొని వెంటనే 51 శాతం పిట్మెంటును అమలు చేయాలన్నారు.అన్ని యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డు ఇంప్లిమెంట్ చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 క్రింద వేతనాలు మంజూరు చేయాలని తెలిపారు.అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో కేర్ టేకర్లను నియమించాలని, కేజీబీవీ లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ తో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పటి నోటిఫికేషన్ ద్వారా నియామకమైన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లాగా వెంటనే ఓ పి ఎస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మె కాలపు 19 రోజుల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు మాట్లాడుతూ.. మండల శాఖలు పటిష్టంగా ఉన్నప్పుడే జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి శాఖలు పటిష్టంగా ఉంటాయన్నారు.ఆ విధంగా ఉన్నప్పుడే ఉపాధ్యాయ సమస్యలను పోరాటాల ద్వారా పరిష్కరించుకోగలుగుతామని అందుకే ప్రతి సభ్యుడు సంఘ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీఎస్ యుటిఎఫ్ చౌటుప్పల్ మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు. టీఎస్ యుటిఎఫ్ మండల నూతన అధ్యక్షులుగా జి.జగన్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ పరమేశం, ఉపాధ్యక్షులుగా ఈ విజయ ప్రతాప్, బి.సునంద లు, కోశాధికారిగా వి నరేష్ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కొసనం మమత , జిల్లా కోశాధికారి బొమ్మగోని ముత్యాలు, జిల్లా కార్యదర్శి పజ్జూరి వెంకటరెడ్డి లు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయానికి గోలి శ్రీనివాస్ రెడ్డి రూ.20,000/- వేల విరాళం



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: చారకొండ మండలం జూపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఈ నెల 19న నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రత్యేక పూజా కార్యక్రమాల నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి రూ.20,000/- వేల విరాళం అందించారు.

వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పుట్ట రామ్ రెడ్డి ద్వారా గ్రామ నాయకులు బొజ్జయ్యకు ఈ మొత్తాన్ని అందజేశారు.కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్,యువ నాయకులు అంజి మాస్టర్, పోలె అశోక్,రాజు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు



ఇచ్చోడ అక్షిత న్యూస్: ఆదివాసీ స్వాతంత్ర్య సమర యోధుడు, విప్లవ వీరుడు, గిరిజన హక్కుల పోరాట యోధుడు భగవాన్ బిర్సా ముండా 151 వ జయంతి వేడుకలను ఆదివారం ఇచ్చోడ మండల కేంద్రంలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, ఆది వాసీల హక్కులు, జల్--జంగల్--జమీన్ పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు బిర్సా ముండా సేవలను 9 తెగలకు చెందిన ఆదివా సులు స్మరించుకున్నారు. ఆదివాసీ సమాజం తమ సంస్కృతి, సంప్రదాయాలు, భాష, అస్తిత్వాన్ని కాపా డుకుంటూ ఐక్యంగా ముందుకు సాగాలని వక్తలు పిలుపు నిచ్చారు. బిర్సా ముండా ఆశయాలు, పోరా ట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమరం సత్యవతీ- కోటేశ్వర్, రాయి గూడ సార్మెడీ అమ్రుత్ రావు, మేడిగూడ గ్రామ పటేల్ సర్పంచ్ మడవి బీంరావు, మల్యాల సర్పంచ్ మెస్రం దేవ్ రావు ఆదివాసీ నాయకులు కాత్లే విఠల్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు సంగేపు రమేష్, ఆత్రం గంగారం చాహ్కాటి పవన్, సిడం గంగారం పటేల్ కుడ్మెత జంగు మెస్రం నాగోరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం ముదిగొండ మండల కమిటీ ఎన్నిక



ఖమ్మం /అక్షిత బ్యూరో : తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం ముదిగొండ మండల కమిటీ ఎన్నిక నిన్న ముదిగొండ లో నిర్వహించారు. ముదిగొండ మండల అధ్యక్షులుగా పుట్ట మోహన్రావు ప్రధాన కార్యదర్శిగా ఏసు నరేష్ ఉపాధ్యక్షులుగా షేక్ ఖాజా మియా కార్యదర్శిగా శివ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి వట్టికూటి ఉమాదేవి జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామారావు నాయకులు కారు మంచి సత్యనారాయణ ధనిశెట్టి లక్ష్మయ్య ఎలా సాగరపు ప్రసాద్ తుప్పతీ ఆదినారాయణ బెల్లంకొండ చిన్న భాస్కర్ దేవరకొండ నాగభూషణం షేక్ సిద్దు షేక్ సలీం మట్టి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బిర్సా ముండా పోరాట స్ఫూర్తితోనే వికసిత్ భారత్ నిర్మాణం!

ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణకు కేంద్రం పెద్దపీట

జన్ జాతీయ గౌరవ దివస్ వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు...

కలెక్టరేట్‌లో ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు..

మహనీయుడికి ఘన నివాళులు



నిర్మల్,అక్షిత ప్రతినిధి నవంబర్ 15 : ఆదివాసీ హక్కుల కోసం బ్రిటిష్ పాలకులపై అలుపెరగని పోరాటం సాగించిన భగవాన్ బిర్సా ముండా జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన పోరాట స్ఫూర్తితో వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన జన్ జాతీయ గౌరవ దివస్ వేడుకల్లో ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. నిర్మల్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుంచి అధికారులు, ఆదివాసీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. భగవాన్ బిర్సా ముండా జయంతిని జన్ జాతీయ గౌరవ దివస్‌గా నిర్వహించడం ద్వారా ఆదివాసీల ఆత్మగౌరవానికి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, గిరిజనుల హక్కుల పరిరక్షణలో బిర్సా ముండా చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. గిరిజనుల విద్య, వైద్యం, ఆర్థికాభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని వివరించారు. అనంతరం పలువురు ఆదివాసీలతో నేరుగా మాట్లాడి ప్రభుత్వ పథకాల అమలు, వారికి అందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు.

ఉల్గులాన్ ఉద్యమంతో చరిత్ర సృష్టించిన మహనీయుడు

ప్రధాని ప్రసంగం అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి అధికారులు, ఆదివాసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చవాన్ నిహారిక,మాట్లాడుతూ.. బిర్సా ముండా భారత స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా గిరిజనుల హక్కుల సాధనలోనూ అసాధారణ పోరాట పటిమను ప్రదర్శించారని పేర్కొన్నారు. బ్రిటిష్ పాలకుల దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా 'ఉల్గులాన్' పేరుతో సాయుధ ఉద్యమాన్ని నడిపి గిరిజనుల్లో చైతన్యం నింపారని గుర్తుచేశారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.

ఇంతటి మహనీయుడి జయంతిని జన్ జాతీయ గౌరవ దివస్‌గా నిర్వహించడం దేశంలోని గిరిజన సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే బిర్సా ముండా వంటి మహనీయుల జీవిత చరిత్ర, త్యాగాలు, పోరాటాల గురించి తెలుసుకోవాలని సూచించారు.


గిరిజనుల అభ్యున్నతికి సమష్టి కృషి చేయాలి

అనంతరం ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ, సంస్కృతి సంప్రదాయాల కొనసాగింపు కోసం సంఘాలన్నీ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాథోడ్ రమేష్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చవాన్ నిహారిక, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య, నాయకపోడ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మున్సీ చిన్నయ్య, జిల్లా అధ్యక్షుడు సాకి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సొంచు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుంకరి ముత్యం, సూరపు సాయన్న, రాజుల నారాయణ, తోడసం గోవర్ధన్, ఈఈ ఆర్డబ్ల్యూఎస్ సందీప్, ఏసీఎంవో శివాజీ, నైకం భీమ్‌రావు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

లింబాద్రి గుట్టపై బ్రహ్మోత్సవాలు ప్రారంభం

గోవింద నామస్మరణతో గుట్టపైకి చేరుకున్న స్వామివారు



భీంగల్, అక్షిత న్యూస్: ఉత్తర తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, దక్షిణ బద్రీనాథ్ గా పేరొందిన శ్రీమన్నింబాచల క్షేత్రం లింబాద్రి గుట్టపై శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కార్తీక మాస బ్రహ్మోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.

భీంగల్ పట్టణంలోని గ్రామాలయం నుండి స్వామివారి ఉత్సవ మూర్తులను బోయిల పల్లకిలో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకువచ్చారు. మంగళహారతులు, బోనాలతో మహిళలు, బాజాభజంత్రీలు, మధ్య స్వామివారు గుట్టపైకి



చేరుకున్నారు.

గుట్టపైకి చేరుకునే వరకు అడుగడుగునా వేలాది మంది భక్తులు లి"గోవిందా... గోవిందా"లి అంటూ నామస్మరణ చేస్తూ స్వామివారి వెంట నడిచారు. దీంతో నింబాచల గిరులు మార్మోగిపోయాయి.

గుట్టపైకి చేరుకున్న అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు, దీపారాధన నిర్వహించారు.

ఈ నెల 26 వరకు ఉత్సవాలు:

బ్రహ్మోత్సవాలు ఈ నెల 15 నుండి 26వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 17న ధ్వజారోహణం, 19 న స్వామి వారి కళ్యాణం, 21 న గిరి ప్రదక్షిణ, 24 కార్తీక పౌర్ణమి న రథోత్సవం అత్యంత వైభవంగా జరుగుతాయని తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది

ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదు..

గ్రామీణ యువత ఉద్యోగ కలలకు "సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి" అండ!

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సై మరియు కానిస్టేబుల్ ఉచిత శిక్షణ రెండో బ్యాచ్ విజయవంతంగా పూర్తి..

మొదటి బ్యాచ్ విజయవంతం అనంతరం రెండో బ్యాచ్‌కు 90 రోజుల పాటు నిర్విరామంగా శిక్షణ..

ముగింపు కార్యక్రమానికి హాజరై అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన "సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను చేరువ చేయడంతో పాటు, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరికీ నాణ్యమైన శిక్షణ అందించాలనే సంకల్పంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కానిస్టేబుల్ శిక్షణ రెండో బ్యాచ్ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..

ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులను అభినందించి, ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు..లిగ్రామీణ యువత భవిష్యత్తుపై సుంకిరెడ్డి ప్రత్యేక దృష్టి..లి

ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది యువతకు ప్రతిభ, పట్టుదల ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితుల కారణంగా నాణ్యమైన శిక్షణ పొందలేకపోతున్నారని అన్నారు.. అలాంటి యువతకు అండగా నిలిచి, ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు..ప్రభుత్వ ఉద్యోగం అనేది కేవలం ఒక వ్యక్తి జీవితాన్నే కాకుండా మొత్తం కుటుంబ ఆర్థిక పరిస్థితిని మార్చగల గొప్ప అవకాశమని పేర్కొన్నారు. అభ్యర్థులు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, ఆత్మవిశ్వాసంతో నిరంతరం సాధన చేస్తూ తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు..90 రోజుల పాటు నిర్విరామంగా నాణ్యమైన శిక్షణ.మొదటి బ్యాచ్ విజయవంతంగా పూర్తయిన అనంతరం నిర్వహించిన రెండో బ్యాచ్‌లోనూ గత 90 రోజులుగా నిర్విరామంగా ఉచిత పోలీస్ శిక్షణ అందించారు. రాష్ట్రస్థాయి అధ్యాపక బృందంతో ప్రతిరోజూ 9 గంటల ప్రత్యేక తరగతులు, రోజువారీ పరీక్షలు, వారాంతపు గ్రాండ్ టెస్టులు నిర్వహించారు..ఈ శిక్షణ ద్వారా అభ్యర్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన పరిజ్ఞానంతో పాటు పరీక్షలను ఎదుర్కొనే ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందించేందుకు కృషి చేశారు. శిక్షణను సద్వినియోగం చేసుకున్న అభ్యర్థులు రాబోయే పోలీస్ నియామక పరీక్షల్లో విజయం సాధించాలని సుంకిరెడ్డి ఆకాంక్షించారు..

యువతకు ఉపాధి.. కుటుంబాలకు ఆర్థిక భరోసా..

భవిష్యత్తులో కూడా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో "స్కిల్ ఫ్యాక్టరీ" ద్వారా ఏఐ, ఐటి,భాషా నైపుణ్యాలు, ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి కల్వకుర్తి నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేస్తామని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు తెలిపారు..ప్రతి కుటుంబంలో కనీసం ఒక ఉద్యోగి ఉండాలనే సంకల్పంతో యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా తమ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు..ఒక యువకుడి ఉద్యోగం.ఒక కుటుంబానికి ఆర్థిక భరోసా అనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ముందుకు సాగుతుందని తెలిపారు.ఉచిత శిక్షణపై అభ్యర్థుల హర్షం.. సుంకిరెడ్డికి కృతజ్ఞతలు..ఈ సందర్భంగా శిక్షణ పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత యువతకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 90 రోజుల పాటు నాణ్యమైన శిక్షణ అందించడం పట్ల సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..రాష్ట్రస్థాయి అధ్యాపకుల బోధన, ప్రతిరోజూ 9 గంటల తరగతులు, రోజువారీ పరీక్షలు, వారాంతపు గ్రాండ్ టెస్టులు తమకు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. ఉచిత శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్ అందించడం తమలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపిందని సంతోషం వ్యక్తం చేశారు..మా ప్రభుత్వ ఉద్యోగ కలలకు అండగా నిలిచి,ఎలాంటి ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన శిక్షణ అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి మా కుటుంబాలకు అండగా నిలవడమే మా లక్ష్యం" అని అభ్యర్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో.. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శేఖర్, శ్రీపతి, శ్రీనులతో పాటు తదితరులు పాల్గొన్నారు

ఒత్తిడి తగ్గించుకొని ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలి

ఎస్ఐ,కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రీ ఫైనల్ మాక్ టెస్ట్ నిర్వహణ

పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ కె.నరసింహ



సూర్యాపేట , అక్షిత బ్యూరో : పోటీ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులు తమ అవగాహన పెంచుకోవడంతో పాటు, సామర్థ్యాన్ని అంచనా వేసుకుని అసలైన పరీక్షలో తప్పులు జరగకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ కె.నరసింహ అభ్యర్థులకు సూచించారు.అంతే కాకుండా పరీక్ష సమయంలో ఒత్తిడి తగ్గించుకొని ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయలని అన్నారు.ఎస్ఐ,కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు సూర్యాపేట జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట,కోదాడ పట్టణాల్లో 400 మంది అభ్యర్థులకు అందిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని చుక్కా రామయ్య పాఠశాల, కోదాడ పట్టణంలోని కెఆర్ఆర్ కళాశాలలో క్వాలిఫైయింగ్ ఎగ్జామ్‌కు సంబంధించి ప్రీ ఫైనల్ మాక్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో మొత్తం 497 మంది అభ్యర్థులు హాజరు కాగా ఈ పరీక్షను హైదరాబాద్‌కు చెందిన ఐరైజ్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్త అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చుక్కా రామయ్య స్పేస్ పాఠశాలలో పరీక్ష నిర్వహణ తీరును ఆయన పరిశీలించి మాట్లాడారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల్లో పరీక్షల పట్ల ఉన్న ఒత్తిడిని తగ్గించి,వాస్తవ పరీక్షలను సులభంగా, ఆత్మవిశ్వాసంతో రాసేలా చేయడమే ఈ మాక్ టెస్టుల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. క్వాలిఫైయింగ్ ఎగ్జామ్‌కు యువతను పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయడంలో భాగంగానే ప్రీ ఫైనల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అభ్యర్థులు ఈ పరీక్షలను సీరియస్‌గా తీసుకొని, సమయ పాలన పాటిస్తూ ప్రశ్నలకు నిర్దీత సమయంలో సమాధానాలు రాయడం అలవాటు చేసుకోవాలని సూచించారు.ఇలాంటి మాక్ టెస్టుల ద్వారా పరీక్షల సరళిపై అవగాహన పెరగడంతో పాటు, తమ సామర్థ్యాన్ని అంచనా వేసుకునే అవకాశం లభిస్తుందని,పరీక్షల పట్ల భయం తగ్గి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లక్ష్య సాధన దిశగా కష్టపడి చదవాలని సూచించారు.ఈ పరీక్ష కేంద్రంలో ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, ఎస్ఐ లు రాఘవేందర్ రెడ్డి, గోపికృష్ణ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

తెలంగాణ అభివృద్ధిని బిజెపి అడ్డుకుంటుంది

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు



రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో: తెలంగాణ అభివృద్ధిని బిజెపి అడ్డుకుంటుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూరదేవరాజు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు ఆధ్వర్యంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ విదేశీ ప్రతినిధులకు కేంద్ర ప్రభుత్వం చివరి నిమిషంలో వీసాలు రద్దు చేసి, అనుమతి నిరాకరించిందని ఆరోపించారు. బిజెపి నేతలు నియంతలా వ్యవహరిస్తున్నారని, ప్రశ్నించే గొంతులను చూసి భయపడుతున్నారని విమర్శించారు. తెలంగాణకు వచ్చే పెట్టుబడులను కంపెనీలను యువతకు ఉద్యోగ అవకాశాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ నేత మాత్రమే కాదని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అని బిజెపి ప్రభుత్వం గుర్తు చేసుకోవాలన్నారు. గతంలో ప్రధాని రాజీవ్ గాంధీ ప్రతిపక్ష నేతగా వాజ్‌పేయిని విదేశీ సదస్సులకు పంపారని గుర్తు చేశారు. మోదీ విదేశాల్లో సదస్సులు పెడితే తప్పు లేనప్పుడు రాహుల్ హైదరాబాద్ వస్తే తప్పేంటి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, మాజీ పీసీసీ కార్యదర్శి గడ్డం నరసయ్య , టౌన్ ఉపాధ్యక్షులు మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ , బొప్ప దేవయ్య, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలనూరి రమాదేవి, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

లోకేశ్వరం మండలానికి 462 చేయూత పింఛన్లు మంజూరు

రేపటి నుంచి లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ...

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ వెల్లడి



లోకేశ్వరం,నవంబర్ 15 అక్షిత న్యూస్ : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలో 462 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్లు మంజూరైనట్లు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, తెలిపారు.రేపటి నుంచి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.

ముధోల్ నియోజకవర్గవ్యాప్తంగా 5,251 మంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోగా, అధికారుల పరిశీలనలో 4,606 మందిని అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. వివిధ కారణాలతో 360 దరఖాస్తులను తిరస్కరించగా, మరో 255 దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచినట్లు పేర్కొన్నారు.

లోకేశ్వరం మండలంలో 462 మందికి పింఛన్లు మంజూరు కావడం పట్ల అర్హులైన లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది. వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు.

ఇంకా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు, బీడీ కార్మికులను గుర్తించి అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు...

ఎంబీబీఎస్ విద్యార్థిని సౌమ్యకు రూ.25 వేల ఆర్థిక సహాయం అందించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన వాటం శ్రీశైలం కుమార్తె సౌమ్య ఎంబీబీఎస్ సీటు సాధించడంతో, ఆమె చదువుకు అండగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి రూ.25,000/- వేల ఆర్థిక సాయం అందించారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థిని కుటుంబ సభ్యులకు స్టడీ మెటీరియల్ కోసం ఈ సాయాన్ని అందజేశారు. రాబోయే మూడేళ్ల పాటు కూడా స్టడీ మెటీరియల్ ఖర్చులను భరిస్తామని గోలి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చినట్లు విజయ్ గౌడ్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్యార్థులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సురేష్ గౌడ్,రుక్సుద్దీన్,వీరాస్వామి, భానుచందర్,మాణిక్యం,పరమేష్,అశోక్,రవి తదితరులు పాల్గొన్నారు.

రెండవ వార్డు నూతన బూత్ కమిటీ, వార్డ్ కమిటీల ఏర్పాటు

రెండవ వార్డు అధ్యక్షుడిగా సుర్వి నరేష్ గౌడ్

ప్రధాన కార్యదర్శిగా మారుపాక ప్రభాకర్ గౌడ్



చౌటుప్పల్ /అక్షితన్యూస్: చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డిరాజగోపాల్ రెడ్డి సూచనలు, డీసీసీ కమిటీ ఆదేశాల మేరకు, మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తాళ్ల సింగారం 2వ వార్డు నూతన బూత్ కమిటీల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య లు పాల్గొని మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మోగుదాల రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్, పిఏసిఎస్ చైర్ పర్సన్ మస్తాన్ బాబు యాదవ్, రామాలయం గుడి చైర్మన్ బొబ్బిల మురళి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పర్నే శివారెడ్డి,మున్సిపల్ మాజీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ గౌడ్, పందుల రాజేష్ గౌడ్, దుబ్బాక ఆకాష్ రెడ్డి, మున్సిపల్ కమిటీ సభ్యులు ఎర్రగొని లింగస్వామి యాదవ్, అంతటి బాలరాజ్ గౌడ్, వర్కాల వెంకటకుమార్, సయ్యద్ వయ్యూద్దీన్. మట్టపల్లి యాదగిరి మున్సిపాలిటీ ముఖ్య నాయకులు ఊదరి నరసింహ,కొండాపురం గణేష్, మారుపాక ప్రభాకర్, బొంగు లక్ష్మయ్య, దొనకొండ లక్ష్మయ్య, నల్ల గణేష్, ఉడుతల నరసింహ,ఎండీ అలీ,సుర్వి వెంకటేష్,మట్టపల్లి సైదులు, సుర్వి మహేష్,బొంగు రాజు, బత్తుల తిరుమలేశ్ ,ఎస్.కె మసారూ బొంగు ప్రవీణ్,సరిపల్లి మారయ్య, సుక్క శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో ఫీడ్ మిల్లుపై అనుమానాల మేఘం!

పశువుల ఎముకల నుంచి నూనె తయారీ చేస్తున్నారంటూ ఆరోపణలు

హోటళ్లు, రెస్టారెంట్లకు సరఫరా చేస్తున్నారనే ప్రచారం

పరిశ్రమ కార్యకలాపాలపై సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తుల డిమాండ్

నిబంధనల ఉల్లంఘన జరిగితే పరిశ్రమను మూసివేయాలని విజ్ఞప్తి



సంగారెడ్డి అక్షిత బ్యూరో: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామ శివారులోని ఆకాష్ ఫీడ్ మిల్లు కార్యకలాపాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ పరిశ్రమలో ఏయే పదార్థాలను తయారు చేస్తున్నారు? వాటిని ఎక్కడికి తరలిస్తున్నారు? తయారీ ప్రక్రియకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా? అనే సందేహాలు గ్రామస్తుల్లో వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పశువుల ఎముకలకు సంబంధించిన పదార్థాలను శుద్ధి చేసి పొడిగా తయారు చేస్తున్నారనే ప్రచారంతోపాటు, ఎముకల నుంచి నూనెను కూడా వెలికితీస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నూనెను వివిధ హోటళ్లు, డాబాలు, భోజనశాలలకు సరఫరా చేస్తున్నారనే అనుమానాలు స్థానికుల్లో మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? పరిశ్రమలో నిజంగా ఎలాంటి ఉత్పత్తులు తయారవుతున్నాయి? వాటి వినియోగం ఏమిటి? అనే విషయాలు అధికారుల విచారణలోనే వెల్లడికావాల్సి ఉంది.

ప్రజారోగ్యంపై ఆందోళన

పరిశ్రమలో తయారవుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నూనెను ఆహార పదార్థాల తయారీలో వినియోగిస్తున్నారా? అలా అయితే వాటిని కొనుగోలు చేస్తున్న సంస్థలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? ఉత్పత్తుల నాణ్యతను ఎవరు పర్యవేక్షిస్తున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ అంశాల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం జరిగినా ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవాలను నిగ్గు తేల్చకుండా ఆరోపణలను కొట్టిపారేయడం సరికాదని, అదే సమయంలో నిర్ధారణ కాని ప్రచారాన్ని నిజమని భావించకూడదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

సంబంధిత శాఖలు స్పందించాలి

కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమల శాఖ, ఆహార భద్రతా శాఖ అధికారులు వెంటనే స్పందించి పరిశ్రమలో క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. అక్కడ తయారవుతున్న ఉత్పత్తుల నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పంపించాలని, పరిశ్రమ అనుమతులు, తయారీ విధానం, నిల్వలు, సరఫరా వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమ నిర్వహిస్తున్నట్లు నిర్ధారణ అయితే కార్యకలాపాలను నిలిపివేసి అవసరమైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఈ అంశంపై అధికారులు తక్షణమే స్పందించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని ఆత్మకూరు గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్థిక భద్రతకు భరోసా పి ఎన్ బి మెట్ లైఫ్ ఇన్సూరెన్స్

మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్



సూర్యాపేట , అక్షిత బ్యూరో : ఆర్థిక భద్రతకు భరోసాగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్ లైఫ్ ఇన్సూరెన్స్ దోహద పడుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు.జిల్లా కేంద్రంలో శనివారం మెట్ల లైఫ్ ఇన్సూరెన్స్ సర్టిఫైడ్ ఫైనాన్స్ ఇమ్మడి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రస్తుతం నిత్య జీవితంలో ఇన్సూరెన్స్ భీమా అనేది వ్యక్తి ఆపదలు,ఆరోగ్య సమస్యలు కుటుంబాన్ని కాపాడే రక్షణ కవచమని కుటుంబానికి ఆర్థిక భరోసాకు ఎంతగానో ఇన్సూరెన్స్ కల్పిస్తుందని తెలిపారు.ఆర్థిక భద్రతకు స్థిరమైన కెరీర్ అని ఇన్సూరెన్స్ కు ప్రాధాన్యత ఇవ్వాలని అది మనకెంతో ఉపయోగ పడుతుందని చెప్పారు. అత్యవసర సమయంలో ఇతరులపై ఆధారపడకుండా, కుటుంబానికి అండగా ఆర్థికంగా దోహద పడుతుందని పేర్కొన్నారు.అనంతరం పి ఎన్ బి మెట్ లైఫ్ సర్టిఫైడ్ ఫైనాన్స్ ఇమ్మడి రమేష్ మాట్లాడుతూ 12 సంవత్సరాలు పాలసీ కట్టిన వారికి రూ.60 లక్షలు వస్తాయని,అవి 37 సంవత్సరాల నాటికి రూ.2 కోట్ల 83 లక్షలు వస్తాయని అన్నారు.ఈ ఇన్సూరెన్స్ లో ఒక సంవత్సరం నుంచి 55 సంవత్సరాల వరకు పాలసీ కట్టే అవకాశం ఉంటుందని,సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు, ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపారులు,సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్ రావు,బండారు రాజా,యామా ప్రభాకర్,తప్సీ గాంధీ,కలకోట లక్ష్మయ్య,కుక్కడపు శ్రీనివాస్, బెలిదే అంజయ్య,ఆకుల లవకుశ,పిఎన్ బి మెట్ లైఫ్ రీజినల్ మేనేజర్ ఏ.రత్న భూషణ్ రెడ్డి,బ్రాంచ్ మేనేజర్ బి. శ్రీనివాస్ రావు,లీడర్ పిఎన్ బి మెట్ లైఫ్ ఎం.చంద్రశేఖర రావు, తదితరులు పాల్గొన్నారు.

శాలి వాహన కుమ్మరుల చరిత్రను నేటి తరానికి తెలియజేయాలి

కుమ్మరి శాలివాహన సంఘం

జిల్లా నాయకులు దండు ఆదినారాయణ



సత్తుపల్లి, అక్షిత న్యూస్: శాలివాహన కుమ్మరుల యొక్క చరిత్రను నేటి తరానికి తెలియజేసి రామాయణం రచించిన ఒక మొల్లమాంబ మైసూర్ మహారాజ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి కొమరయ్య ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ పద్మభూషణ్ వనజీవి రామయ్య ఇలాంటి ఎందరో మహోన్నతులు వారి చరిత్ర నేటి తరానికి తెలియజేశాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాలివాహన కుమ్మర సంఘం ఖమ్మం జిల్లా నాయకులు దండు ఆదినారాయణ అన్నారు. సత్తుపల్లి మండల పరిధిలోని రామానగరం గ్రామంలో జరిగిన శాలివాహన కుమ్మరి సంఘం వనభోజన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాటి చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూనే నేడు శాలివాహన కుమ్మరి కులంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారికి సంఘం ద్వారా తోడ్పాటు అందించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని, శాలివాహన కుమ్మరి బోర్డు ఏర్పాటు చేసి శాలివాహన కుమ్మరులను ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వెనకబడిన శాలివాహన కుమ్మరి కులస్తులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు ,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సత్తుపల్లి మండల కేంద్రంలో మన కుల ఆడబిడ్డ అయిన మొల్లమాంబ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి కన్వీనర్ గా దండు రామారావును, కుమ్మరి శాలివాహన సంఘం సత్తుపల్లి మండల కన్వీనర్ గా గుడిమెట్ల రామారావు లు ఇరువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామానగరం సంఘ అధ్యక్షులు దండు నాగేశ్వరరావు,దండు రామారావు,సాయిరాం మెడికల్స్ దండు శ్రీనివాసరావు, అడ్డూరి శేషగిరిరావు,గుడిమెట్ల రామారావు,దండు సూర్యం బాబు,దండు వాసు,దండు హరికృష్ణ,మధ్యరాల సత్యనారాయణ,దండు నవీన్, పత్తిపాక వెంకటస్వామి, మద్దిరాల కేసు,నరసింహ గణేష్ పాడు దండు ముత్యాలరావు, బేతుపల్లి చక్రపు కృష్ణయ్య, దండు ఎర్ర నాగేశ్వరరావు, సోమవరపు రామారావు, 400 మంది పైగా శాలివాహనులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.